# పెద్దకందుకూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

యాదగిరిగుట్ట రూరల్, సెప్టెంబర్ 18: యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూర్ గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (సన్‌రైజ్) వారి ఆధ్వర్యంలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజీవ్స్ వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 వందల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్(సన్‌రైజ్) డైరెక్టర్ కైలాష్ గుప్తా మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్దకందుకూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలకు ఫిల్టర్ నీటిని అందించేందుకు ప్లాంట్‌ను ఏర్పాటు చేసి పిల్టర్ వాటర్ అందిస్తున్నామని తెలిపారు. కందుకూర్‌తో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు కూడా పిల్టర్ నీటిని అందించటానికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. కందుకూర్ గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని హైదరాబాద్‌లోని సాధురాం కంటి ఆసుపత్రికి తరలించి వారికి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ఆపరేషన్లు చేసిన అనంతరం వారిని వారి వారి గ్రామాలకు తమ వాహనాల ద్వారా తరలిస్తామని, కంటి ఆపరేషన్లకు ప్రజలకు వద్ద నుంచి ఎలాంటి ఫీజులు తీసుకోమని ఆమె తెలిపారు. తాము అందించే సేవా కార్యక్రమాలు సక్రమంగా వినియోగించుకుంటే మరిన్ని సేవలు అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్(సన్‌రైజ్) సభ్యులు మోనిక, రవీంధ్రనాథ్, ముదిప్‌కుమార్, స్థానిక సర్పంచ్ తుడుం భిక్షపతి, పిఇఎల్ డిజిఎం ఎం.సుధాకర్, పిఇఎల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో సాధురాం కంటి ఆసుపత్రి డాక్టర్ రామకృష్ణారావు వైద్య పరీక్షలు నిర్వహించారు.



పెద్దకందుకూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ANDHRA BHOOMI Dt. 19/9/05 page No. 4

---

19/09/2005

Andhra Jyothi





పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

# పెద్ద కందుకూరులో నేత్ర వైద్య శిబిరం

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 18 (ఆన్‌లైన్): రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాదు, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ సంయుక్తంగా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు, శస్త్ర చికిత్సలు జరపడానికి సిఫారసు చేశారు. సాదురాం కంటి ఆసుపత్రి వైద్యులు రామకృష్ణా రావు ఆధ్వర్యంలో పరీక్షలు జరిపారు. ఈ శిబిరంలో రోటరీ క్లబ్ చైర్మను కైలాష్ గుప్త, మౌనిక, రవీంద్రనాథ్, ముదీఫ్ అనీ, పిఇఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సుధాకర్, సర్పంచు తుడుం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

---

EENADU [NALGONDA] Dt. 19/09/2005 page No. 5

# సేవా కార్యక్రమాలతో చేయూతనిస్తాం

యాదగిరిగుట్ట రూరల్, సెప్టెంబరు 18 (న్యూస్‌టుడే): గ్రామీణ ప్రాంతాల్లో నెలకున్న సమస్యలతో పాటుగా వైద్య సేవలు కూడా అందజేస్తామని రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (సన్‌రైస్) డిస్ట్రిక్ట్ - 3152 డైరెక్టర్ కైలాష్ గుప్తా పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫ్లోరిన్ నీటితో అనారోగ్యానికి గురవుతన్న వారిని దృష్టిలో పెట్టుకుని ఈ గ్రామానికి రోటరీ క్లబ్ ప్రీమియర్ ఎక్స్‌ప్లొజిల్స్ సహకారంతో టాటా డీ ఫ్లోరినేషన్ ప్లాంట్ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు.

---

VAARTHA



# మరింతగా సామాజిక సేవా కార్యక్రమాలు



పెద్దకందుకూర్‌లో రోటరి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరం దృశ్యం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 18 (ప్రభాత వార్త): పేదల అభివృద్ధికి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తున్నామని రోటరి క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ డైరెక్టర్ కైలాస్‌గుప్తా అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూర్ గ్రామంలో ఆదివారం రోటరి క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్(సన్‌రైజ్) డిస్ట్రిక్ట్ 3150 ఆధ్వర్యంలో ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్స్ వారి సహకారంతో సాధురామ్ కంటి ఆసుపత్రి డాక్టర్లు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు రెండు వందల మందికి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు అవసరమైన వారికి హైద్రాబాద్ లోని సాధురామ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజలకు వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే పెద్దకందుకూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు తమ సేవలను వినియోగించుకుంటే మరిన్ని సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోనిక, ముదిప్ కుమార్, రవీంద్రనాధ్, స్థానిక సర్పంచ్ తుడుం బిక్షపతి, పిఇఎల్ డిజిఎం ఎం.సుధాకర్, పిఇఎల్ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ రామకృష్ణ వైద్య పరీక్షలు చేశారు.